మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్య్రం

క్లుప్తంగా

నిర్మల్ హృదయ్‌లో వృద్ధులకు పండ్ల పంపిణీ



గుంటూరు ఎడ్యుకేషన్: శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ దివంగత డాక్టర్ బీఎస్ రావు జయంతి సందర్భంగా మంగళవారం బ్రాడీపేట నిర్మల్ హృదయ్‌లోని వృద్ధులు, మానసిక వికలాంగులకు సంస్థ ఎగ్జిక్యూటివ్ ఏజీఎం ఈమని దుర్గాప్రసాద్ పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీన్‌లు కిశోర్, చంద్రశేఖర్, ఏజీఎం వెంకటరావు, ప్రిన్సిపాల్ రాఘవ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రముఖులకు శ్రీ టీవీ పురస్కారాల ప్రదానం



పాత గుంటూరు: బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళా వేదికగా కళాంజలి క్రియేషన్స్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ టీ.వీ జాతీయ కళాశ్రీ పురస్కార ప్రధాన సభ నిర్వహించారు. సభకు సంస్థ అధ్యక్షుడు, సినీ నటుడు డాక్టర్ చిట్టినేని లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాయని మిరియాల సత్తెమ్మ, కళారంగంలో పాత్తూరి రంగారావు, డాక్టర్ రామచంద్ర, డాక్టర్ జె. రవికుమార్, అనూషా, జబర్దస్త్ నటుడు డాక్టర్ సునామి సుధాకర్, కళావిపంచి అధ్యక్షుడు బొప్పన నరసింహారావు, నిమ్మగడ్డ మీరయ్య, సుఖమంచి కోటేశ్వరరావు, షేక్ గనిలకు పురస్కారాల్ని అందించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాపరిషత్ గౌరవ అధ్యక్షుడు ఆలోకం పెద్దబ్బయ్య, సినీ దర్శకుడు కాట్రగడ్డ రవితేజ, ఆడిటర్ దామచర్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఏవీకే సుజాత వ్యాఖ్యానంతో నిర్వహించారు.

మద్యం విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

నగరంపాలెం: అనధికారికంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు గుంటూరు-1 ఎస్ఈబీ (సెబ్) సీఐ ఎం.రమేష్ తెలిపారు. ముందస్తు సమాచారంతో పెదకాకాని రైల్వే క్రాసింగ్ గేట్ వద్ద మద్యం సీసాలు విక్రయిస్తున్న పెదకాకాని మండలం సదాశివయ్యకాలనీ వాసి కె.శివరామకృష్ణను, పెదకాకాని శివాలయం రోడ్డులో విక్రయిస్తున్న షేక్ హసానుల్లాను మంగళవారం అరెస్టు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. వారి వద్ద రూ.8,100 ఖరీదు చేసే మద్యం సీసాల్ని సీజ్ చేశామని తెలిపారు. గత కొద్ది రోజులు వీరిద్దరూ వేర్వేరుగా మద్యం విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైందని సీఐ వెల్లడించారు.

గంజాయి విక్రేత అరెస్టు



నగరంపాలెం: గంజాయి విక్రయించే పాత నేరస్తుడ్ని గుంటూరు-1 ఎస్ఈబీ (సెబ్) స్టేషన్ పోలీసులు అరెస్టు చేశారు. అతని నుంచి రూ.26 వేలు ఖరీదు చేసే 4.8 కిలోల గంజాయి, ఒక సెల్‌ఫోన్ సీజ్ చేశారు. ఇన్నర్ రింగ్ రోడ్డులోని గుంటూరు-2 ఎస్ఈబీ స్టేషన్‌లో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఎస్ఈబీ గుంటూరు ఏఎస్పీ డీఎస్.మహేష్ వివరాల్ని వెల్లడించారు. ముందస్తు సమాచారంతో నల్లచెరువు 25 వీధిలో అద్దెకు ఉంటున్న షేక్ షఫీ ఇంట్లో మంగళవారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. అతని వద్ద గంజాయి గుర్తించారు. దీంతో అతన్ని అరెస్టు చేసి 4.8 కిలోల గంజాయి, ఒక సెల్‌ఫోన్ సీజ్ చేశామని ఏఎస్పీ చెప్పారు. గతంలో షఫీ వాహనాలకు పంక్చర్లు వేస్తూ జీవించేవాడని పేర్కొన్నారు. అయితే, 2021 నుంచి గంజాయి విక్రయించడం అలవాటు చేసుకున్నాడని పేర్కొన్నారు. అతనిపై నగరంపాలెం పీఎస్, గుంటూరు-1, 2 ఎస్ఈబీ స్టేషన్లల్లో కేసులు ఉన్నాయని చెప్పారు. ఇటీవల రాజమండ్రిలో ఓ వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి, దాన్ని పొట్లాలుగా తయారు చేసి విక్రయించేవాడని తెలిపారు. త్వరగా డబ్బు సంపాదించాలనే దురాశతో గంజాయి విక్రయాలకు పాల్పడేవాడని చెప్పారు. గంజాయి విక్రయదారులతోపాటు రవాణా చేసే వ్యక్తులను సైతం అరెస్ట్ చేస్తున్నామని పేర్కొన్నారు. పదేపదే పట్టుబడిన వారిపై ఇటీవల గుంటూరు జిల్లాలో పీడీ చట్టాలు ప్రయోగించినట్లు ఆయన చెప్పారు. ఎస్ఈబీ గుంటూరు-1 స్టేషన్ సీఐ ఎం.రమేష్, డీఎస్ఈఓ సీఐ సామినేని అంటోనిరాజు, ఎస్ఐలు ఎన్.శ్రీనివాసరావు, షేక్.అరిఫ్, హెచ్‌సీ పీవీ పోతురాజు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



హిందూ కళాశాలలో ఎన్‌సీసీ కేడెట్ల గౌరవ వందనం స్వీకరిస్తున్న ప్రిన్సిపాల్ ప్రసాద్



హిందూ ఫార్మసీ కళాశాలలో జెండాకు వందనం చేస్తున్న సదాశివరావు, జూపూడి రంగరాజు



భారతీయ విద్యాభవన్‌లో విద్యార్థులతో మాజేటి ప్రసాద్, హేమాంబ, ఉషశ్రీ



కల్నల్ పలగాని శ్రీనివాసరెడ్డికి మొక్క బహూకరిస్తున్న శ్రీవిద్య, శ్రీకాంత్‌బాబు



జెండాను ఆవిష్కరిస్తున్న డొక్కా, ఎమ్మెల్సీ ఏసురత్నం తదితరులు



జెండా వందనం చేస్తున్న యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ తదితరులు



బసవపున్నయ్యకు రూ.లక్ష విరాళం చెక్కు అందజేస్తున్న మురళీమోహన్

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్, ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్

పట్నంబజారు: ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం చెప్పారు. బృందావన్ గార్డెన్స్‌లోని పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డొక్కా మాణిక్యవరప్రసాద్, ఎమ్మెల్సీ ఏసురత్నం మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపన దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక నిర్ణయాలతో ముందుకు సాగుతున్నారు. విద్య, వైద్యానికి పెద్ద పీట వేసి అణగారిన వర్గాలు, పేదబడుగు, బలహీనవర్గాల జీవితాల్లో వెలుగు నింపుతున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా ముందుకు సాగుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు, పలు కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

మువ్వెన్నల జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

➡ గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ పాల్గొని మువ్వెన్నల జెండాను ఆవిష్కరించారు. 23వ డివిజన్ కార్పొరేటర్ సాధు ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో గుండారావుపేట, 36వ డివిజన్ కార్పొరేటర్ ఉడుముల లక్ష్మి ఆధ్వర్యంలో చేబ్రోలు పుల్లయ్య పాఠశాలలో జరిగిన వేడుకల్లో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిరి మాట్లాడుతూ మహనీయులు రక్తం చిందించి మనకు స్వాతంత్ర్యాన్ని అందజేశారన్నారు. ఎంతో మంది త్యాగధనుల ప్రాణత్యాగమే నేటి స్వాతంత్ర్యమని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లేలా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పాటుపడుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు రాజేష్, శ్రీనివాసరెడ్డి, దుగ్గెంపూడి వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలతో ఉన్నతంగా ఎదగాలి

గుంటూరు ఎడ్యుకేషన్: విద్యార్థులంతా నాయకత్వ లక్షణాల్ని పెంపొందించుకుని ఉన్నతంగా ఎదగాలని భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ పేర్కొన్నారు. రింగ్ రోడ్డులోని భాష్యం బ్లూమ్స్ సెకండరీ క్యాంపస్‌లో 2023-24 విద్యాసంవత్సరానికి గానూ కొత్తగా ఎన్నికైన విద్యార్థి నాయకులతో మంగళవారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించి, దేశాన్ని అగ్రగామిగా విజయపథంలో నడిపించేందుకు కృషి చేయాలని సూచించారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పేరు,ప్రతిష్టలు తీసుకురావాలని తెలిపారు. భాష్యం విద్యాసంస్థల ముఖ్య సలహాదారు మైఖేల్‌రాజు మాట్లాడుతూ త్యాగధనుల పోరాట ఫలితమే స్వాతంత్ర్యమని, వారిని విద్యార్థులంతా స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాష్యం జెడ్ఈవో వరలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

➡ త్యాగధనుల పోరాట ఫలితమే స్వాతంత్ర్యమని భాష్యం రామకృష్ణ అన్నారు. చంద్రమౌళీనగర్‌లోని మెయిన్ క్యాంపస్‌తో పాటు ఆర్టీసీ కాలనీ, ఎస్వీఎన్ కాలనీ, సాంబశివపేట, పట్టాభిపురం, గోరంట్ల, భాష్యం మెడెక్స్, ఐఐటీ క్యాంపస్‌లలో జెండాల్ని ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

➡ అభ్యుదయ ఎడ్యుకేషన్ సొసైటీ విభాగ ఆధ్వర్యంలో మంగళవారం పాత్తూరులోని అక్షే స్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు నందమూరి సొగంధ్ కృష్ణ, నందమూరి దీప్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్య దినోత్సవ ఔన్నత్యాన్ని విద్యార్థులు తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

➡ విద్యార్థులంతా దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధుల జీవితాల గురించి తెలుసుకోవాలని డాక్టర్ కేవీపీ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. జేకేసీ కళాశాల రోడ్డులోని కేవీపీ స్కూల్లో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తుల వేషధారణలో అలరించారు. కృష్ణప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఒక సెలవు రోజుగా కాకుండా స్వాతంత్ర్య ఘట్టాలను విద్యార్థులంతా తెలుసుకుని, అమర వీరుల చరిత్రల్ని చదివేందుకు ఉపయోగించాలని సూచించారు. ప్రిన్సిపాల్ వై.రథినీచౌదరి మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగ ఫలం మన దేశ స్వాతంత్ర్యమని తెలిపారు. ఈ సందర్భంగా నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, పాఠశాల వ్యవస్థాపకుడు డాక్టర్ కె. బసవపున్నయ్య, ఏవో కె. వెంకట్రావు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

➡ నవభారత్‌నగర్ రెండో లైనులోని లిటిల్ స్టెప్స్ ఇంటర్నేషనల్ స్కూల్లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయుష్మాన్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ రాకేష్, రాజేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ షేక్ షాజహాన్ మాట్లాడుతూ విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల్ని స్ఫూర్తిగా తీసుకుని, దేశభక్తితో మెలగాలని సూచించారు. చిన్నారులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

➡ సమర్థులైన నాయకులతోనే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని కల్నల్ పీఎస్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అరండల్‌పేటలోని కెనడీ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో వ్యవస్థాపకురాలు కేబీ సావిత్రి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పీఎస్ రెడ్డి నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులతో ప్రమాణ స్వీకారం చేయించారు. విద్యార్థులు జాతి నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు. రాజేంద్రనగర్‌లోని కెనడీ నెక్స్‌జెన్ కిడ్స్ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో కల్నల్ పలగాని శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. విద్యార్థులు దేశభక్తి గీతాలకు నృత్యాలతో అలరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కె. శ్రీకాంత్ బాబు, డాక్టర్ కె.శ్రీవిద్య, ప్రిన్సిపాల్స్ ఐజాక్, పి. లక్ష్మీ హేమలత, వైస్ ప్రిన్సిపాల్ చైతన్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

➡ బ్రాడీపేటలోని శ్రీమేధ విద్యాసంస్థల్లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సంస్థ చైర్మన్ అన్నా నందకిశోర్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష వారిని దేశం నుంచి తరిమికొట్టేందుకు మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్, సర్దార్ వల్లభాయ్ పటేల్, అల్లూరి, నెహ్రూ వంటి ఎందరో తమ ప్రాణాల్ని పణంగా పెట్టి పోరాడారని తెలిపారు. స్వాతంత్ర్యం నా జన్మ హక్కు, క్విట్ ఇండియా నినాదాలతో చేసిన పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలని వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

➡ భిన్నత్వంలో ఏకత్వంగా అంతా కలిసిమెలిసి ఉండటం భారతదేశ గొప్పతనమని డెప్యూటీ మేయర్ వనమా బాల వజ్రబాబు పేర్కొన్నారు. మంగళవారం ఏసీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొమ్మలపాటి మోజెస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. కుసుమకుమారి, డాక్టర్ జీపీ ప్రీతమ్ ప్రకాష్, కాలేజీ బోర్డు చైర్మన్ డాక్టర్ ఎంఎస్ శ్రీధర్, ఉత్సవ నిర్వహణ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎం. రత్నరాజు, ఎన్‌సీసీ అధికారులు కె. రవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

➡ అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో జరిగిన వేడుకల్లో నాట్కో ఫార్మా ఉపాధ్యక్షుడు నన్నపనేని సదాశివరావు జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, గౌరవ చైర్మన్ డాక్టర్ మన్నవ రాధాకృష్ణమూర్తి, కరస్పాండెంట్ డాక్టర్ ఎస్. మధుసూదనరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం, ఓఎస్డీ పి. సీతారామయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

➡ మార్కెట్ సెంటర్లోని హిందూ కళాశాలలో జరిగిన వేడుకల్లో ప్రిన్సిపాల్ పీఎం ప్రసాద్ జాతీయ జెండా ఎగురవేసి ఎన్‌సీసీ కేడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు మేజర్ డాక్టర్ చుక్కా నవీన్ కుమార్, ఏ. మంజుశ్రీ, జె. వెంకటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ కేవీఎస్ దుర్గాప్రసాద్, డాక్టర్ కె. కాళిదాసు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

➡ కలెక్టర్ బంగ్లా రోడ్డులోని భారతీయ విద్యాభవన్‌లో మాజేటి ప్రసాద్ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హేమాంబ, హెచ్ఎం సీహెచ్. కృష్ణ ఉషశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

➡ ఆర్టీసీ కాలనీలోని సెయింట్ లారెన్స్ ఇంగ్లిష్ మీడియం స్కూల్లో కరస్పాండెంట్ మేకల రవీంద్ర బాబు జెండా ఎగురవేశారు. డైరెక్టర్ ఎం. శేషకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

➡ నగరంపాలెంలోని ప్రజ్ఞ స్కూల్లో కరస్పాండెంట్ ఎన్. చక్రనాగ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్. కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

➡ పట్టాభిపురంలోని టీజేపీఎస్ కళాశాలలో కరస్పాండెంట్ కేవీ బ్రహ్మం జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో డిగ్రీ, పీజీ ప్రిన్సిపాల్స్ ఏబీపీ మనోహర్, ఎస్. అనితాదేవి, ఎన్ఎస్ఎస్ అధికారి జేవీ సుధీర్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

➡ విద్యార్థులు దేశభ్యాతిని ఇనుమడింపచేయాలని శ్రీ పూజిత స్కూల్ ప్రిన్సిపాల్ కంచర్ల పద్మావతి పేర్కొన్నారు. మంగళవారం పట్టాభిపురంలోని పూజిత స్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి దేశభక్తిని అలవర్చుకోవాలని, త్యాగధనుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జాతి నాయకుల వేషధారణలో అలరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

➡ విద్యార్థుల్లో దేశభక్తి భావాల్ని పెంపొందించాలని యూనియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. బృందావన్ గార్డెన్స్‌లోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్లో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలని, దేశాభ్యుదయానికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. కార్యక్రమంలో ఆర్థో డెంటిస్ట్ రాజశేఖర్, పాఠశాల చైర్మన్ ఎస్. ఫ్రాన్సిస్‌రెడ్డి, డైరెక్టర్లు ఆరోన్‌రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, జోసఫ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అమీనాబేగం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

➡ ఎన్జీవో కాలనీలోని సుమేధ హైస్కూల్లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రముఖ వైద్య నిపుణుడు డాక్టర్ ఆర్. హరికృష్ణ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. గత టెన్త్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు సజ్జా జనార్దనరావు నగదు ప్రోత్సాహకాల్ని పంపిణీ చేశారు. పాఠశాల డైరెక్టర్ ఎం. చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

➡ అరండల్‌పేటలోని కమ్మ బాలుర హాస్టల్‌లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహ అధ్యక్షుడు డాక్టర్ కొండబోలు బసవపున్నయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త జాగర్లమూడి మురళీమోహన్ వసతిగృహానికి రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ యర్రా నాగేశ్వరరావు, రాయన వెంకటేశ్వర్లు, బొల్లేపల్లి శ్రీనివాసరావు, ఏలూరి సూర్యనారాయణ, కార్యదర్శి మందలపు బంగారుబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

మిర్చి యార్డులో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

కొరిటిపాడు(గుంటూరు): మిర్చి మార్కెట్ యార్డులో 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కార్మికులు, హమాలీలకు ఫలహారం అందజేశారు. కార్యక్రమంలో యార్డు వైస్ చైర్మన్ షేక్ మాబు సుభాని, ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరెడ్డి, పాలకవర్గ సభ్యులు, అధికారులు, సిబ్బంది, ఎగుమతి, దిగుమతి వ్యాపారులు పాల్గొన్నారు.

గుంటూరు ఏసీబీ కార్యాలయంలో వేడుకలు

నగరంపాలెం: మెడికల్ కళాశాల రోడ్డులోని గుంటూరు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ప్రధాన కార్యాలయ ఆవరణలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏసీబీ ఏఎస్పీ మత్తె మహేంద్ర జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం విద్యార్థులకు తినుబండారాలు పంపిణీ చేశారు.

జగన్ సుపరిపాలనలో పేదలకు స్వాతంత్ర్య ఫలాలు

ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి



త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, ఎమ్మెల్యే గిరి, మేయర్ కావటి తదితరులు

పట్నంబజారు: జగన్ సుపరిపాలనలో అణగారిన వర్గాలు, పేదలకు స్వాతంత్ర్య ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి చెప్పారు. బృందావన్ గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ కార్యాలయంలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా మువ్వెన్నల పతాకాన్ని ఆవిష్కరించి, అనంతరం కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అప్పిరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడంలో సఫలీకృతమవుతూ, సాధికారత, స్వావలంబన దిశగా ఏపీ దేశంలోనే అగ్రగామి రాష్ట్రంలా ముందుకు వెళుతోందని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా అందరికీ అత్యున్నత ప్రమాణాలతో ఆంగ్ల విద్యను ఉచితంగా అందించడం ద్వారా సీఎం జగన్‌పేదరిక నిర్మూలనకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు తెలిపారు. దిశ వంటి బలమైన చట్టాల రూపకల్పనతో పాటు అన్ని పథకాలు, పోస్టుల్లో అగ్రాసనం వేయడం ద్వారా మహిళలకు సాధికారత కల్పించారని చెప్పారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా స్థానిక సుపరిపాలనకు పెద్దపీట వేసినట్లు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల్ని ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో బలోపేతం చేయడం ద్వారా సమసమానత్వ సాధన దిశగా సీఎం జగన్ ముందడుగు వేశారని వివరించారు. పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం గల భారతీయులందరి ఉమ్మడి పర్వదినం స్వాతంత్ర్య దినోత్సమని తెలిపారు. నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు మాట్లాడుతూ ఎందరో మహనీయుల ప్రాణ త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న ఈ స్వాతంత్రం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, అర్బన్ బ్యాంకు డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుందరరామశర్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, డెప్యూటీ మేయర్ షేక్ సజీల, డాక్టర్ వై.షేక్, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ(ఆచారి), షేక్ రోషన్, పడాల సుబ్బారెడ్డి, అచ్చాల వెంకటరెడ్డి, అందుగుల సంతోష్, మోతుకూరి వెంకటరత్నం, గీతామందిరం చైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, మిర్చియార్డు మాజీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, కొప్పుల విజయమాధవి, గనిక ఝాన్సీ, మేరిగ విజయలక్ష్మి, జగన్ కోటి, కాకి శ్రీను, రాఘవ, కోటేశ్వరరావు, పానుగంటి చైతన్య, రబ్బాని, స్టార్ మస్తాన్, మాదాసు కిరణ్, వలివేటి వెంకటరమణ, సురసాని వెంకటరెడ్డి, రెడ్డి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సీజీజీబీ ఆధ్వర్యంలో వేడుకలు



జెండాను ఆవిష్కరిస్తున్న సీజీజీబీ రీజనల్ మేనేజర్ వీరారెడ్డి, విద్యాసాగర్ తదితరులు

కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు కేంద్రంగా ఉమ్మడి గుంటూరు, ఉభయగోదావరి జిల్లాల్లో పని చేస్తున్న చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు(సీజీజీబీ) అరండల్‌పేటలోని ప్రాంతీయ కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. బ్యాంక్ రీజినల్ మేనేజర్ పి.వీరారెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం నూరు వసంతాల అమృత కాలంలోకి అడుగిడిన సందర్భంలో స్వాతంత్ర్య వీరుల త్యాగాల్ని గుర్తు చేసుకుంటూ ప్రతి ఒక్కరూ బాధ్యతతో కర్తవ్య పథంలో సాగాలని హితవు పలికారు. రెండు కోట్ల మంది స్వయం సహాయ సంఘాల మహిళల్ని లక్షాధికారులుగా చేయాలన్న ప్రధాన మంత్రి మోదీ పిలుపు మేరకు ప్రత్యేక కార్యక్రమాలకు ఉద్యోగులు, సిబ్బంది సన్నద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఖాతాదారులకు, ఉద్యోగులకు ఆయన స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు అందించారు. కార్యక్రమంలో సీజీజీబీ చీఫ్ మేనేజర్ విద్యాసాగర్, అన్ని బ్రాంచీల మేనేజర్లు, ఉద్యోగులు, పలువురు ఖాతాదారులు, సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులతో డాక్టర్ హరికృష్ణ, చంద్రశేఖర్‌రెడ్డి, జనార్దనరావు



ఆక్స్‌ఫర్డ్ స్కూల్లో విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన

పేదలకు బియ్యం, దుస్తుల పంపిణీ



మహిళకు ఆర్థిక సాయం అందిస్తున్న శ్రీనివాసరావు

పాత గుంటూరు: రోటరీ క్లబ్ ఆఫ్ సెంటీనియల్ నూతన కార్యాలయంలో మంగళవారం 77వ స్వాతంత్ర్య వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. క్లబ్ ప్రెసిడెంట్ కొమ్మాలపాటి శ్రీనివాసరావు, స్వాతంత్ర్య సమరయోధులు పువ్వాడ రామారావు, మేజర్ సాంబశివరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆవరణలో మొక్కలు నాటారు. వృద్ధులకు బియ్యం, దుప్పట్లు, చీరలు పంపిణీతో పాటు ఓ మహిళకు ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి రాజగోపాల్, కోశాధికారి శ్రవంత్, ఏజీ సుధాకర్, సుబ్బారావు, పీడీజీ హరికృష్ణ, ఏజీ వేణుగోపాల్, అభయ, డాక్టర్ రాకేష్, షాజహాన్, అశోక్, సంతోష్ ,పెరుమాళ్ల పాల్గొన్నారు.



విద్యార్థి నాయకులతో భాష్యం రామకృష్ణ



జాతీయ జెండా ఎగురవేస్తున్న సొగంధ్ కృష్ణ



విద్యార్థులతో కృష్ణప్రసాద్, రథినీ చౌదరి



లిటిల్ స్టెప్స్ స్కూలులో జెండాకు వందనం చేస్తున్న వైద్యులు రాజేష్, రాకేష్, షాజహాన్



పూజిత స్కూలులో విద్యార్థులతో ప్రిన్సిపాల్ పద్మావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు

జాయ్ అండ్ ఫైన్ వెల్‌నెస్ సెంటర్‌లో వేడుకలు



స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న క్లబ్ సభ్యులు

గుంటూరు వెస్ట్: బ్రాడీపేటలోని జాయ్ అండ్ ఫైన్ వెల్‌నెస్ సెంటర్‌లో 77వ స్వాతంత్ర్య వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ ఈచంపాటి ఆచారి జెండా వందనాన్ని చేశారు. ఈ సందర్భంగా జాయ్ అండ్ ఫైన్ చీఫ్ కోచ్ జ్యోతి శ్యామ్ మాట్లాడుతూ ప్రస్తుత నూతన జాతీయ విద్యా విధానంలో త్యాగధనుల జీవిత చరిత్రల్ని పాఠాలుగా చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. నేటి యువతకు స్వాతంత్ర్య విలువలు అంతగా తెలియడం లేదన్నారు. దీన్ని తెలియపర్చాల్సిన బాధ్యత ఉపాధ్యాయులతోపాటు, తల్లిదండ్రుల పైనా కూడా ఉందని తెలిపారు. పౌరులు బాధ్యతగా వ్యవహరిస్తే ఆదర్శవంతమైన పరిపాలకులు వస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కోచ్‌లు అయితి సతీష్, రాళ్లబండి అనూష, పవన్ కల్యాణ్, అమీన్, సల్మా, క్రాంతి పాల్గొన్నారు.